# ఇది నిజమే!

**కలంతార**

ఏదైనా కోరిక మనస్సులో ఆగి పోవచ్చు. కానీ వయసు ఆగదు కదా ? అందుకే మన పెద్దలు ఏ వయసుకా ముచ్చట సకాలంలో జరగాలంటారు.

స్వాగత్ అనే బోర్డున్న ఆ చిన్న బంగ్లా, అందమైన తోటా చూడగానే ప్రతివారినీ ఆకర్షించుతుంది. బెంగుళూరులో అయితే ఆ యిల్లు చాలా సామాన్యమైనదే। బెజవాడలో అద్భుతమైన యిల్లుగా వెలిగిపోతోంది. ఐదేళ్ళ నుండి ఆ యింటిలో ఆడవాళ్లూ,పిల్లలూ కలకలలాడుతూ తిరగడం ఎవరూ చూడలేదు. అడపా తడపా భార్యాబిడ్డలతో వచ్చే ఆ యింటియజమాని స్నేహితులు నాల్గురోజు లుండిపోయినంత మాత్రాన యింటి యిల్లాలున్న శోభ రాదు కదా। ఇంటాయన పేరు నంద కిషోర్. మిత్రులంతా కిషోర్ బాబూ అని పిలుచుకుంటారు. బెంగాలీ అయినా ఆంధ్రలో చాలా కాలం వున్నాడు. కనుక తెలుగు చక్కగా మాట్లాడుతాడు. 40 ఏళ్ళ వయస్సున్న ఆయన చూడడానికి 39 ఏళ్ళవాడిలా ఆరోగ్యంగా, దృఢంగా, అందంగా బ్రహ్మచారుల కుండే ఒక విధమైన వర్చస్సుతో. నిత్యము చిరునవ్వుతో చూచేవారిని తక్షణం ఆకట్టుకుంటాడు. ఏ మాత్రం నవ్వినా ఆయన కళ్లు సగం మూసుకొని కంటిపాపలు మెరుస్తుంటే ఆ ముఖం చూడవలసిందే. ఐతే ఆయన చిరునవ్వే కాని పూర్తి నవ్వుని మనం చూడలేం: అది ఒక వరమే। నంద కిషోర్‌గారి బంగ్లా ప్రక్కనే చిన్నదాబా ఒకటుంది. అందులోంచి 15 ఏళ్ళ పిల్ల ముద్దబంతి పూవులా ముద్దులు కురిపిస్తూ నడవడం మర్చిపోయిన లేడిపిల్లలా గెంతుతూ ఆ అందమైన బంగ్లాలోనికి నిరభ్యంతరంగా గెంతుతూ వెళ్ళి యిష్టారాజ్యంగా తిరుగుతూవుంటుంది. ఐదేళ్ళుగా ఆ పిల్ల అలా ఇంటిలో సర్వహక్కులూ భుక్తం చేసుకున్నది. ఏమి చేసినా ఎవరూ ఏమీ అనరు. ఎవరూ అంటే ఆ యింటిలో వుండేది ఎంతమందని। తోటలో ఓ మూల ముసలి తోటమాలి, వంటాయన, డ్రైవరు, కారు గేరేజి యివన్నీ ఒక వరుసలో ఉంటాయి. యిందులో డ్రైవరుకు మాత్రమే భార్యా బిడ్డలున్నారు.



డ్రైవరు భార్య సీతాలు చాలా నేర్పు
గల పనిమనిషి. అయ్యగారు ఆఫీసుకు
వెళ్ళగానేవచ్చి యిల్లంతా శుభ్రంచేసి,
ఎక్కడ వక్కడ సర్దేసి. సర్దడాని
కేముందిలే కదిపే వారుంటేగా సర్దాల్సిన
బాధ ; చిన్న షోమెరిన్. "హనీ"
మాత్రమే అప్పుడప్పుడు తన తోకమీద
కోపంవచ్చి గిరగిర తిరిగి సాధించలేక
కోపంతో యిల్లంతా చిందులు త్రొక్కి-
అన్నీ తలక్రిందులు చేస్తుంది.
చేశాకా ఏదో బళ్లున పడినప్పుడుగాని
దానికి ఒళ్లుతెలియదు, చేసిన పనినిచూసి
మళ్ళీ దానికే సిగ్గేసి మళ్ళీ సర్ది పెట్టలేని
నిస్సహాయతతో చిన్నబుచ్చుకుంటుంది.
దూదిముద్దలో కాటిక ముద్దలాంటి కళ్ళు
రెండుమిలమిలలాడుతాయి అలాయిల్లంతా
చిందరవందర చేసిననాడు యజమాని
రాగానే తనని బుజ్జగించి ముద్దాడదని
దానికి బాగా తెలుసు. అందుకే అది
సీతాలుతో బాగా స్నేహం చేసుకుంది.
సర్దే వేళకి అది రాకపోతే దాని చీరచెంగు
నోటితో కరచిపట్టుకొని లాక్కొ-
స్తుంది. చంకలో బిడ్డని పెరటి
అరుగుమీద పడుకోబెట్టి, హనీ చేసిన
కొంచె పనులు సర్దుతుంది సీతాలు.
బిడ్డ దగ్గర కూర్చుని హనీ తోక వూపి
నవ్విస్తుంటే సీతాలు యింటిపని చేసు
కుంటుంది. ఈ సీతాలు మాత్రం అప్పు
డప్పుడు పక్కింటి బేబీకి బుద్ధులుచెప్పి
బెదిరిస్తుంటుంది. పైటవేసుకున్న ఆడ
పిల్ల అలా పరుగు పెట్టకూడదని మంద
లిస్తుంది. ఫలితంగా బేబీ సీతాలుబిడ్డను
బుగ్గగిల్లేసి పారిపోతుంది. తాను కాపలా
కాసే బిడ్డను ఏడ్పించగానే హనీకి
పౌరుషం వస్తుంది. బేబీని తరుము
కుంటూ పోవడంలో బిడ్డ కాపలాసంగతి
మరచిపోతుంది. బేబీ, హనీ ఇల్లంతా

అనామిక

తిరిగి, పరిగెత్తి ఏదో పాడు చేస్తారు. ఏడ్చే బిడ్డను ఎత్తుకునే సీతాలు పని చేసుకోవలసివస్తుంది. అందుకే సీతాలు బేబీకి బుద్ధులు చెప్పడం తగ్గించుకుంది. కోరి తిప్పలు తెచ్చుకోవడం దేనికి !

అయిదున్నరకల్లా స్కూలునుంచి బేబీ, కిషోర్‌బాబూ యిళ్ళకు వస్తారు. అర గంటలో ఆయన స్నానంచేసి, లాల్చీ పైజమా వేసుకొని సిటింగ్ రూములో కూర్చుంటారు. ఆ సమయంలో స్కూలు యూనిఫారం మార్చేసి లంగా, ఓణి వేసుకొని బేబి కూడా సిట్టింగ్ రూంలో నికి చేరుతుంది. అలా చేరగానే బేబి చేసే మొదటి పని పైట కాస్త తీసేసి కిషోర్‌బాబు టోపీలు పెట్టుకునే స్టాండు మీద పారేయడం (పైట వేసుకోకుండా బేబీ వెళ్తే బేబీ తల్లి వూరుకోదు. స్కర్ట్ బ్లౌజుల్లో తిరిగే బేబీకి జారిపోయే పైట అంటే తగని చిరాకు. రెండేళ్ళుగా వేసుకున్న పైట ఉంటే చిరాకే బేబీకి. కాని ఈ మధ్య కిషోర్ మామయ్యకూడా తనని పైట వేసుకుంటే బాగుంటా వంటున్నాడు. అందుకే అప్పుడప్పుడు పైట వేసుకుంటుంది బేబి) రెండోపని ఆయన చేతిలో మాగజైన్ లాక్కుని ప్రక్కన పెట్టేయడం. యింతలో బేరర్ స్నాక్స్, వేడి టీ, బేబికోసం బోర్న విటా తెచ్చిపెడతాడు. పాప స్పూన్‌తో చక్కెర కలిపేదాకా కిషోర్‌బాబు కూర్చుని శ్రద్ధగా పాప చేతిగాజులను, మృదువైన వ్రేళ్ళను చూసి ముచ్చట పడతాడు. ఇలాగే అందమైన గాజుల చేతులు తనకి అయిదారేళ్ళ క్రింద టీ, కాఫీ కలిపి యిచ్చిన సంగతి గుర్తు కొస్తుంది. మళ్ళీ టీ త్రాగేలోపునే మర్చి పోతాడు.






ఏడయ్యేసరికి పాప చదువుకోడానికీ, బాబు గారు క్లబ్బుకి ప్రయాణమౌతారు. ఇలాంటి దినచర్య అప్పుడప్పుడు కుంటు పడుతుంది. బేబి స్కూల్లో ఏదేనా పని వుండి లేటుగా వచ్చినప్పుడు స్కూలు డ్రెస్ మార్చకుండా పుస్తకాలు యింటి లోకి విసిరివేసి, రివ్వున బంగ్లాలోనికి దూసుకువస్తుంది. వస్తూనే ఆ రోజు స్కూల్లో జరిగిన సంగతులు గుక్క త్రిప్పుకోకుండా మొదలెడుతుంది. అంత వరకూ ఆయన 'టీ' తాగకుండా వున్న ట్లయితే సోఫాలో జారగిలబడి ఏదో చక్కని బుక్కు చూస్తుంటాడు చేత్తో రాసింది. అందులో ఒక ఫొటో. ఒక నడివయస్సు స్త్రీ. ఆమె పోలికలున్న ఆ బిడ్డ కాబోలు-ఒకపాప-పాప కంటే పెద్దదైన బాబు ఉంటారు. ఆమె చెరో ప్రక్కన కొడుకు కూతురు దాదాపు ఆమె బుజాలదాకా వున్నారు. అదిగో ఆ ఫొటో చూసుకుంటూ కూర్చుంటే మాత్రం కిషోర్‌బాబు వదనం చిన్నబో తుంది. కళ్ళు చెమర్చినట్టుగావుంటాయి. ఏదో లోకాల్లో వున్న ఎవరి కోసమో ఎదురు చూస్తున్న వాడిలా పరాకుగా వుంటాడు. తను చెప్పేదానికి రెస్పాన్స్ రాకపోతే బేబి వెంటనే సోఫా వెను కకు వచ్చి ఆయన మెడ మీదగా ముందుకు చేతులువేసి, వంగి "మాట్లాడ వేం మావయ్యా. ఏం చెప్పానో విన్నావా ?" అని గారాలు పోతుంది. అప్పుడు ఆయన నవ్వే నవ్వు-ఓహ్ ప్రపంచంలో విషాదమంతా తనే భరి స్తున్నట్లుండే ఆ చూపు బేబీ మనస్సుకు అంతులేని అగాధంలా కన్పిస్తుంది. చిన్నబేబి ఒకసారిగా ఎంతోపెద్ద దానిలా ఆలోచిస్తుంది. వెంటనే సోఫా వెనుకనుండి ముందు కొచ్చి దాదాపు ఆయన వడిలో వాలిపోతుంది.ఆవయసు పిల్ల పరాయి మగవాడివళ్లో అలా వాలిపోదం, పనికి మాలిన లోకానికి విడ్డూరంగానే వుండవచ్చు. కాని అయి దేళ్ల క్రింద గౌన్లలో వుండి ఇప్పుడు

పైటలోకానికొచ్చి నంత మాత్రాన ఆ పిల్లకింకా స్త్రీ పురుష వ్యత్యాసం. ఆకర్షణ తెలియనేలేదు. ఏడాది క్రింద తనలో వచ్చిన మార్పు, విడబోతున్న మల్లె మొగ్గలాంటి యౌవ్వనం గురించి బేబి మనసు దాకా పోనేలేదు. ఏడాది నుంచి తల్లి తనను మందలిస్తూనే వుంది, అలా ఆ మామయ్యని చిన్నప్పటిలా కౌగలించుకో కూడదని. అంత చనువు పనికి రాదని. కాని బేబి తండ్రికి గారాల బిడ్డ. ఆయన ఏమీ అనందే బేబికి తల్లి చెప్పినమాట వినే అలవాటులేదు. అందుకని కిషోర్‌బాబు విషయంలో ఏ బెరుకు లేకుండా తిరగ గల్గుతోంది. "చెప్పు మామయ్యా ఆమె ఎవరు? ఆ పిల్లలు యిక్కడకు రారేం? అందరు మావయ్యలకీ అత్తలుంటారుకదా: నీకు లేరేం?" అంటుంది. ఇలా బేబి అయిదేళ్ళనుంచి అడుగుతూనే వుంది. అతను కబుర్లలో పెట్టి మరపిస్తూ వుంటాడు. అడగరాని ఈ అంతులేని ప్రశ్న ఆ పిల్ల గుండె లోతుల్లో నాటుకుపోయి వేళ్ళు తన్నుకు పెరుగుతూనే వున్నది. దాంతోపాటే మావయ్యకు తనొక్కతే స్నేహితురాలని- ఆయనని సంతోషంగా వుంచాల్సిన బాధ్యత తనదేననీ అనుకుంటూనే ఉన్నది. మావయ్య బాధేదో ఆయన చెప్పకపోయినా లీలగా బేబీ మనసుకు గోచరిస్తోంది. అందుకే తల్లి వారిస్తున్నా వినకుండా పరుగెత్తుకొచ్చి మావయ్యతో వీలైనంత ఎక్కువసేపు గడుపుతూ ఉంటుంది. కిషోర్‌బాబు గదిలో రెండు మంచాలున్నాయి. బ్రహ్మచారికి రెండు మంచాలెందుకని అందరూఅనుకోవచ్చు. కాని ఏడాది క్రిందటి వరకు బేబి మామయ్యతో కబుర్లుచెపుతూనో, చదువుకుంటూనో అప్పుడప్పుడు అక్కడ నిదుర పోయేది. మొదట ఆయనకు ఒక మంచమే వుండేది. బేబికోసం రెండో మంచం తెప్పించాల్సి వచ్చింది. ఏడాది నుండి బేబి తల్లి ఆమె నిక్కడ



రాత్రులు పడుకోనీయడం లేదు. పగలు బేబిని ఆపడం ఆమె తరంకాదు.అయినా కిషోర్‌బాబు మంచితనము, స్నేహ శీలత, ఒంటరితనము, వేలెత్తి చూపడానికైనా పొరపాటు చేయని ఆయన నిత్య జీవితము ఈ అయిదేళ్లుగా బేబి తల్లిదండ్రు లిద్దరూ చూస్తూనేవున్నారు. పండుగలకు ఆయన తమ యింటిలో భోం చెయ్యడమూ ఉన్నది. అందుచే బేబి విషయంలో వాళ్ళు నిశ్చింతగా ఉన్నారు

పెరిగే వయస్సుతో పాటు బేబిలో ఆలోచనా శక్తి ఎక్కువయింది. అందుకే మావయ్యను ఆ ఫొటో సంగతి గట్టిగా అడుగుతుంది. పేచిపెట్టి అన్నం మానేసుంది. ఈ సారి చెప్పకపోతే బడికి వెళ్ళనని మొండికేసి కూర్చుంది. ఇంక కిషోర్ బాబుకి ఎలా చెప్పాలో తోచ లేదు. సాయంత్రం చెపుతాను. యింక స్కూలుకు వెళ్ళు వెళ్ళమని బ్రతిమాలి ఆరోజుకు పంపేశాడు. ఆరోజు బేబి ముందేవచ్చి కూర్చుంది. కిషోర్‌బాబు చాలా లేటుగా వచ్చాడు. దాదాపు చీకటి పడుతోంది. చిన్న గీతలాగ చంద్రవంక వెలసింది. బేబిని యింటి ముందు లాన్ లో కూర్చుందామని తీసికెళ్ళాడు. బాయ్ టీ అక్కడకు తెచ్చి పెట్టి వెళ్ళిపోయాడు. హసీ తోకాడిస్తూ చేరింది స్నాక్స్‌కోసం.

ఆ పచ్చని గడ్డిలో స్ప్రే చేయబడిన పల్చని నీటి తువరల్లో బోర్లా పడుకుని వినడానికి సిద్ధమే అన్నట్లు పరాకుగా ఉన్నమావయ్య చెయ్యిపట్టుకొని గుంజి నేలమీద కూర్చోబెట్టింది. ఆ యన చేతిలో ఫొటోలుక్కుజారి ఆమె ముందు పడ్డాయి. ఇక ఆయనకి చెప్పకతప్పలేదు. బేబి చెయ్యి పట్టుకొనే లాన్‌లో చతికిల పడ్డాడు. * * *

సికింద్రాబాద్ క్లబ్బు ఒక చివరను, చాలా లోపలికి ఉండటంవల్ల సిటీ గోల అట్టే విన్పించదు. వెనుకటి రాజమహల్ లా ఉండే ఎత్తైన గోడలు, విశాలమైన హాల్సు, లైబ్రరీ, డైనింగ్ హాల్, బార్,బిలియర్డ్స్‌హాల్,స్విమ్మింగ్ పూల్ ఇలాంటి ఆకర్షణలతో కలకల లాడుతూ ఉంటుంది. హైక్లాస్ జనానికి తప్ప అక్కడ ప్రవేశముండదు.


కార్ పార్కుచేసి కొడుకును, కూతుర్ని చిల్డ్రిన్స్ వింగ్‌లో విడిచిపెట్టి ఓపెన్ ఎయిర్ సిట్టింగ్ టేబిల్ దగ్గరకు వెళ్ళబోతున్న ఆమెని పేకాట జోరుగా సాగుతున్న టేబుల్ దగ్గరున్న ఆమె భర్త రాజారావు పిలిచాడు డాలీ అని. చిన్నగా వేయి మందిలో వున్నా ఆ గొంతు యిట్టే గుర్తు పడుతుంది. గిరుక్కున వెనుకకు తిరిగి చురుగ్గా చూసింది. పబ్లిక్ లో ఉన్నప్పుడు అలా పిలవద్దని ఎన్నిసార్లు చెప్పినా అతను మర్చిపోతూనే వుంటాడు. దగ్గరకు వచ్చిన భార్య కళ్ళలోకి చిలి

పిగా చూస్తూనే టేబిల్‌మీద తనతో ఆడుతున్న జంటను పరిచయం చేశాడు. మిష్టర్ చందర్ అండ్ మిసెస్ మీనా అని వారిద్దరూ లేచి నుంచుని విష్ చేశారు. సుజాత మీనాతో కరచాలనం చేసింది. చందర్ సుజాత షేక్ హాండ్ ఇస్తుందనుకొని చేయి ముందుకు చాపిన వాడల్లా నమస్కారంలోకి మార్చుకో వలసి వచ్చింది. పరాయి మగవాళ్లతో చేతులు కలపడం సుజాత కిష్టంలేదు. చందర్ మీనా ఒకరికొకరు Made for each other లా వున్నారు. చూడ చక్కని జంట. మీనా అత్యాధునికంగా ఉంది. బాబ్డ్ హెయిర్, స్లీవ్ లెస్ బ్లౌజ్, లిప్‌స్టిక్, నన్నని తీగలా మెత్తని ఒళ్ళు ఇంకా మెత్తనినవ్వుతో మెరిసిపోతోంది. ఆమెది యౌవ్వన సౌందర్యం. సుజాత మొగలు రాణిలా ఉన్నది. చక్కగా చుట్టిన ముడిలో సన్నజాజులు అరవిచ్చు కున్నాయి. నేర్పుగా పెట్టిన కాటుక రేఖ అంత పెద్దకన్నులకు రక్షరేఖలా ఉన్నది. కొనదేరిన ముక్కు, దానిపై ఒంటిరాయి పుడక లైట్ల కాంతిలో జిగేలుమంటున్నది. పొందికగా కట్టిన చీర జరీ అంచులు. విసనకర్రలా విచ్చు కున్న కుచ్చెళ్ళు చూడ ముచ్చటగా ఉన్నది. ఈమెది ప్రౌఢ సౌందర్యం. మీనా బుగ్గలు పల్చగా లోతుగా నవ్వితే సొట్టలుపడే అందంతో వుంటే–సుజాత బుగ్గలు,గుండ్రంగా నవ్వితే గడ్డంక్రింద గుంటపడి గులాబిరేకుల్లా మృదువుగా ముద్దుగా వున్నాయి. ఇద్దరిలో ఎవరు అందగత్తె అన్నట్లున్నారు. సుజా హుందాగా, ఆరోగ్యంగా ఉన్నది. మీనా స్టూడెంట్ లా సున్నితంగా ఉన్నది. ఇద్దరినీ మార్చి మార్చి చూసి తృప్తిగా నవ్వాడు. ఆహః తన భార్య ముగ్ధమోహన సౌందర్యం యింకెవరికి మాత్రం ఎలా వస్తుంది? మర్యాద కోసం సుజా కాసేపక్కడే కూర్చుని తరువాత లేచివెళ్ళి చివరన చెట్ల క్రింద ఉన్న మరో టేబిల్ దగ్గర కెళ్ళింది. ఈమె కోసమే చూస్తున్నట్లున్న మిగిలిన ముగ్గురూ నవ్వారు. బేరర్ తెచ్చిన సాఫ్ట్ డ్రింక్సు త్రాగుతూ కబుర్ల లోకి దిగారు. 10 దాటాకా రాజారావు రాగానే సుజా సెలవు తీసుకొని బయలు దేరింది. లైబ్రరీలోని కొడుకుని, కూతు రిని తీసికొని యింటికి వెళ్ళిపోయారు.

సుజాత, రాజారావుల దాంపత్యం అన్యోన్యం సాఫీగా పోతున్నా ఎక్కడో ఏదో లోటున్నది. ఇదీ అని ఎవరూ గుర్తించలేరు. రాజాకి భార్యాబిడ్డల మీద సంసారం మీద ఉన్న శ్రద్ధ, అపేక్ష చాలా మందికి ఉండదనే చెప్పాలి. లాయరుగా ఆయన మంచి మాటకారి. ఆయన మాట్లాడుతుంటే గంటలు నిముషాలు గడిచిపోతాయి. కేసు ఓడిపోయిన వారైనా ఎంతో కష్టంలోవున్నా సరే ఆయన ముందు

సంతోషాన్ని పుంజుకుంటారు. ఆయన ఎక్కడవున్నా నలుగురూ చేరారన్న మాటే. సుజా ఈ చతుర సంభాషణలో ఎక్కువ పాల్గోదు. వచ్చిన వాళ్ళను చక్కగా ఆదరించుతుంది గాని గంటల తరబడి మాత్రం వాళ్ళతో కూర్చోలేదు. అందరి మిత్రుల మధ్య ధృవతారలా వెలిగే భర్తంటే ఆమెకి ఎక్కడలేని భక్తి, గౌరవము, ప్రేమ. అయితే ఈ భావాన్ని ఆమె తనలోనే యిముడ్చుకుంటుంది. ఎందుకంటే అతను నిద్ర మినహా ఇంటిలో భార్యాబిడ్డలతో గడిపేది కొద్ది గంటలు మాత్రమే. అతనికి తీరికే లేదు. తప్పనిసరి పనులు కొన్ని. తెచ్చిపెట్టుకొన్న పనులు కొన్ని।

ఆ ఇంటిలో మూడు బెడ్ రూమ్స్ ఉన్నాయి. ఒకటి పిల్లిది, ఒకటి గెస్టు రూము, ఒకటి తమది. కోర్టు నుండి రాగానే పిల్లలు, తల్లి, తండ్రి అంతా సిట్టింగ్ రూమ్‌లో అరగంట కూర్చుని టీ తీసుకుంటారు ఆ తరువాత రాజా మిత్రులు ఒక్కొక్కరే వస్తారు. కబుర్లు అయినాక సిండికేట్ మొదలవుతుంది. ఇక యింటి అన్ని కార్యక్రమాలూమర్చిపోతాడు. లేదంటే ఒక్కొక్క రోజు క్లబ్బుకి పోతాడు. వారాని కొకసారి మాత్రమే పిల్లల్ని తీసుకొని ఆమెకూడ వెళ్తుంది. అదీ ఫ్రెండ్స్ అందరూ కలుస్తారనే కాక స్విమ్మింగ్ కోసం పోతుంది. బేతింగ్‌లో ఆమె శరీరం చేపలాగ మునుగుతూ, తేలుతూంటే ఆమె తీరు చూడ ముచ్చటగా ఉంటుంది. శరీరానికి మంచి వ్యాయామం డాన్సు, స్విమ్మింగ్. యివిరెండూ అందరికీ అందుబాటులో ఉండవు. తను వెళ్ళినప్పుడల్లా రమ్మంటాడు రాజా. ఇక యిద్దరూ యిల్లు వదిలిపోతే వచ్చేపోయే వాళ్ళు, పిల్లలూ ఏమి కావాలని పోదు. అదీకాక నిర్ణీత సమయానికి యింటికి బయలుదేరతాడని నమ్మకము లేదు. సాధారణంగా అతను యిల్లు చేరేసరికి 11 గంటలవుతుంది. సుజాత 9 గంటలకి పిల్లల స్టడీ కాగానే భోంచేసి బెడ్ రూంకి వెళ్ళిపోతుంది, రాజా భోజనం ట్రేలో అమర్చి నాయర్ వెళ్ళిపోతాడు. ఒకటి రెండు రోజుల సంగతైతే ఎవరైనా యజమానికోసం చూడొచ్చు.నెలకి మూడు వారాలైనా చూడాలంటే ఎలా ? ప్రొద్దున నాష్టా అవగానే క్లైంట్సు వస్తారు. ఆ గొడవతో సరిపోతుంది. రాజాకి, కోర్టు కెళితే సాయంత్రమే ఇక రావడం. ఒక గంట యింట్లో ఉంటాడో లేదో క్లబ్బుకు గాని, స్నేహితుల దగ్గరకుగాని పోతే యికరాత్రి 10-30 కే యిల్లు చేరేది. అంటే భార్యతో ఉందేది ఎన్ని గంటలో లెక్కపెట్టొచ్చు. పెళ్ళయిన దగ్గర నుండి యిదే వరుస. అందరూకలిసిభోంచేసింది చాలాఅరుదు. ప్రొద్దున వెళ్ళిన పిల్లలూ, భర్తసాయంకాలంగానీ రారు. వచ్చాక ఒక గంట




అందరూ కలుస్తారు. తర్వాత ఆయన క్లబ్బుకి, పాప వీణ నేర్చుకోడానిక్కి, బాబు గేమ్సుకి వెళ్ళిపోతే మళ్ళీ సుజా ఒంటరిదై పోతుంది. ఎన్ని సంవత్సరాలు గడచినా యిదే కార్యక్రమం. నిత్యం ఒంటరితనం వలన సుజాత మనస్సులో ఒంటరితనం గూడుకట్టుకుంది. అద్భుతంగా మాట్లాడే తన భర్తతో తనకు మాట్లాడే అవకాశమే దొరకదు. కనీసం ఆదివారాలైనా తనకోసం ప్రత్యేకంగా యింటిలో వుండమని ఎన్నిసార్లు ప్రతిమాలుకుంది? ఉహూ లాభంలేదు. ఆ రోజు అతను విజిట్స్‌కు వెళ్ళడమో, ఫ్రెండ్స్‌ని యింట్లో లంచ్‌కి పిలవడమో జరుగుతుంది. బలవంతాన అతనిని యింట్లో ఉంచితే అతని మాటలు మూగబోతాయి. పంజరంలో పక్షిలా విలవిల లాడుతాడు. అనుభవం సహజంగా రావాలేగాని బలవంతంగా తేలేము తనకెలాగూ బందిఖానా. మూగ బ్రతుకు తప్పదు. అతన్ని కూడా ఎందుకు బంధించాలి అతని సన్నిధి అంటే తనకి ఎంత యిష్టమైనా ఆ కోరికనుకూడా చంపుకుని వదిలేసింది. భార్యలకు నిజంగా ఏంకావాలో భర్తలందరూ తెలుసుకుంటే ఎన్నో సంసారాలు సౌఖ్యనిలయా లవుతాయి. కేవలం హోదా, ఐశ్వర్యం మాత్రమే ఆడదాన్ని తృప్తిపరచలేవు. ఈ లోటు పెళ్ళయిన కొద్ది నెలలలోనే ఆమె గ్రహించి, మనసు వయసుతో బాటు పెరగక ఆగిపోయింది. అంత వయసున్నా ఆమె మనసుకి 18 ఏళ్ల

వయసే ! ఆ ఆలోచనలే ! ఆ కోర్కెలే. ఆగిపోయిన ఆమె మనసు సాగించే దెవరో ! హృదయాన్ని కదిలించే దెవరో : సాధారణంగా అతను వచ్చేటప్పటికి పిల్లలు వాళ్ల గదిలోను. ఆమె తన గదిలోను నిద్రపోతారు. 10-30 కి వచ్చి, తిని, అరగంటయినా మాగజైన్ చదవకపోతే నిద్ర రాదు. నిర్మలంగా నిద్రపోతున్న భార్యను లేపడం యిష్టంలేదు, లైటు వేస్తే మెలకువ వచ్చేస్తుంది సుజాతకి. అందుకనే గెస్టురూంలో బెడ్‌మీద పడుకొని చదువుతూనే ఒక్కోరోజు అక్కడే నిద్రపోతాడు. ఈ విధంగా భార్యాభర్తల మధ్యన దాంపత్యజీవితమూ తక్కువే ! కానీ సుజా అంటే రాజాకి ఎక్కడలేని మమకారం. నిద్రపోతున్న ఆమెను అలాగే చేతుల్లోకి తీసుకొని ముద్దాడి లేపితే సిగ్గుగా నవ్వేది. అతనికోసం ఎదురుచూస్తూనే ఒళ్ళు మరచి నిదుర పోయినందుకు తనని తానే తిట్టుకునేది. అల్ప సంతోషి. ఆమె అర్ధరాత్రి అయినా అతని పొందు దొరికినందుకు ఆనంద పడిపోతుంది. నిద్రమత్తులోనే అతని కోర్కెలను శిరసావహిస్తుంది. ఈ అనుభవం మళ్ళీ ఎన్నాళ్ళకో అన్నట్లు అణువు, అణువూ అతనికే అర్పిస్తుంది. అద్భుతమైన అతని ప్రణయలీల, ఆక్రమణ అరుదుగా అయితేనేం జీవితంలో ఒకసారైనా అనుభవించగలిగిన స్త్రీ ధన్యురాలే అనుకుంటుంది. పగలంతా ఒకలాగుండే రాజా ఆ సమయంలో నలకూబరుడై, మన్మధుడై, మదన సామ్రాజ్యానికి ఏకైక ఏలికయై గొప్ప శక్తినేదో తనలోకి ప్రసరింపజేసినప్పుడు మైమరచిపోయే సుజాత అలానే, ఆ అనుభవంలోనే, అతని చేతులలోనే దేహ సమర్పణతోబాటు ఆత్మ సమర్పణచేసి ప్రాణం వదలాలని కోరుకుంటుంది. ఈ సమయంలో యింత మహాద్భుతంగా మారిపోయే ఇతను తెల్లవారితే తనకు దొరకడు. భగవాన్ ఈ రాత్రిని, ఈ మధురక్షణాన్ని ఇలాగే శాశ్వతంగా చేయకూడదూ. ఓహో ! వద్దు వద్దు అరుదుగా దొరికే ఈ అదృష్టం ఇలా నిత్యమూ వుంటే వెగటు పుడుతుందా ? తాను తట్టుకోగలదా ? అతని ఈ విజృంభణకి సాధనం కావడం తానెంత అదృష్టవంతురాలోగదా? రాజా నారాజా ఇలా అనుకుంటూనే నిద్రలోనికి జారిపోతుంది. అది నిద్రాఃతన్మయత్వం. రస పిపాస. అలా పరవశించిపోయిన సుజానుచూస్తే రాజాకి ఎక్కడలేని గర్వం. రణరంగంలో ఎదురులేక గెలిచిన వీరునిలా, అలసిపోయిన ఆమెను చూసి, జాలిపడి ముంగురులు సరిజేసి దుప్పటి మెడదాకా కప్పి, ఆమె గుండెల మీద తల ఆన్చి నిద్రపోతాడు రాజా. ఇంత అదృష్టం తెల్లవారితే కలలాగ కరిగిపోతుంది సుజాకి. మళ్ళీ ఒంటరి

తనం. కూర్చుని కబుర్లు చెప్పుకోడానికి దిక్కు లేనితనం. కలిసి షికారెళ్ళలేని నిస్సహాయత, నాకు నీవు కావాలని కోర లేని పిరికితనం, అయినా సుజా తృప్తిగా జీవిస్తున్నది. కంటి నలకలాగ ఈ భావాలు మనసు కలచివేసినా భర్తముందు ఈ అసంతృప్తి ఎన్నడూ ప్రదర్శింప లేదు. అతను గ్రహించనూ లేదు. ప్రపంచంలో అతనికి సుజాత ఒక్కతే దేవత.ఆమెసర్వవిధాలా సుఖంగావుండా లని, అతని కోరిక, తాపత్రయమూను. కాని తీరికలేని బ్రతుకు తనది. తన మిత్ర బృందం, అలవాట్లు పాపమాతన్ని సుజాతతో ఎక్కువకాలం గడిపే అవ కాశమీయలేదు.

చందర్, మీనాలు పరిచయమైనప్పటి నుండి సుజాత-రాజాల యింటికి రాక పోకలు జరుగుతున్నవి. మీనా ఇంట్లో తన మిత్రుడు గౌ ర వా ర్థ ం డిన్నరు జరుగుతుంది. తప్పక యిద్దర్నీ రావాలని గట్టిగా చెప్పిపోయింది. సుజాతకి తప్ప లేదు.8 గం॥ కు తయారై రాజా — సుజాలు చందర్ యింటికి బయలుదేరారు. చాలా పెద్ద బంగ్లా, యింటి అలంకరణ అధునాతనంగా ఉన్నది.చక్కని పెయిం టింగ్స్ ఉన్నవి. ఖరీదైన ఫర్నిచర్ ఉన్నది. అడుగడుగునా ఐశ్వర్యం వుట్టి పడుతున్నది. నలుగురు నౌకర్లు కను సంజ్ఞ కాకముందే ఆజ్ఞలు గ్రహించి నిర్వహిస్తున్నారు. రంగురంగుల షాండ్లేర్సు వింత అందాలీనుతున్నవి. మీనా సౌందర్యం ఆరోజు ప్రత్యేకంగా మెరుస్తున్నది. ఒక్కొక్కరే స్నేహి తుల భార్యలతో చేరారు. కబురు, నవ్వు లతో హాలు మ్రోగిపోతున్నది. ఎర్రటి ఏలూరు కార్పెట్ మీద ఆడవాళ్లు విలా సంగా కూర్చొని కబుర్లు చెప్పుకుం టుంటే, పచ్చని లాన్‌లో కూర్చున్న మగవాళ్లు మధ్య మధ్య కలుగజేసుకొని వెక్కిరిస్తున్నారు. ఇంతలో కలకలం కొంచెం సన్నగిల్లింది.ముఖ్యమైన అతిథి వచ్చినట్లున్నాడు. మీనా చప్పున లేచి ముందుకెళ్ళి అతన్ని ఆహ్వానించింది. ఆమె మృదువైన చేతిని ముద్దుపెట్టుకొని ఒక ప్రక్కకు తల వంచి అందరికి సెల్యూట్‌లాంటిదేదో చేశాడు. ఇంతలో జంట్స్ అక్కడికిచేరారు. హల్లో కిషోర్ వెల్‌కం టూ యూ ! అంటూ చందర్ వెళ్ళి అవచ్చి నాతన్ని కౌ గ లిం చు కున్నాడు. సభ్య సమాజంలో ఈ పద్ధ తులు కొన్ని మామూలు వాళ్ళకి అర్థం కావు ఎబ్బెట్టుగా వుంటాయి. ఆడవాళ్లు అనే తేడా లేకుండా అందరూ కలిసి కూర్చొనడం, మాట్లాడటమూ, ఇతరు లతో ఎక్కడికైనా సరే ఒంటరిగా వెళ్లే అలవాట్లూ మామూలు వాళ్ళకి అంతు బట్టవు. అలాగని ఆ సొసైటీ లైఫ్‌లో అందరూ చెడిపోతారనుకో నక్కరలేదు. చెడు అనేది ప్రతిచోటావుంటుంది. చేర నీయకుండా మనం తప్పుకుంటేచాలు !

మొత్తానికి కిషోర్‌రాక పెద్ద సంచలనం రేపింది. క్రొత్తగా ట్రాన్స్‌ఫరై వచ్చిన బాంక్ మేనేజరు కిషోర్ పరిచయ మైనాకా నిముషాల్లో పాతపరిచయమున్న మనిషిలా అందరితో కలిసి పోయాడు. కొంచెం తక్కువగా ఆరడుగుల ఎత్తు, మంచి రంగు, నీటైన దుస్తులు.ఉన్నదో లేదో అన్నట్లుసన్నని మీసకట్టు, గర్వంగా ఎత్తుగా ఉబికిన ఛాతి, అందరి కళ్లూ అతని మీదనేవున్నై. అతనొక్కడే భార్య లేకుండా వచ్చినవాడు. పైగా బ్రహ్మచారి అని తెలియగానే ఆశ్చర్యమైంది. అందుకే అతనంత చలాకీగా ఉన్నాడా? అసలు సంసార బాధ్యత మోయలేని వాడతను. కాసేపటికి అందరి తత్వాలూ గ్రహించేశాడు. ఎంతో కొంత మౌనంగానూ, కొంతప్రత్యేకతగానూ, కొంచెం పరాకుగాను కూర్చున్న సుజాత అతని దృష్టిలో పడింది. వెంటనే అతనున్న సీటులోంచి లేచి వెళ్ళి ఆమె ప్రక్క కుర్చీలో కూర్చున్నాడు ఉలికిపడింది సుజాత "మే ఐ నో యూ, మేడమ్" అన్నాడు చనువుగా. జవాబు చెప్పడానికి తడబడుతున్న సుజాతని రాజా రక్షించాడు. షియీజ్ మై మిసెస్ డాలీ అని నాలుక్కరుచుకున్నాడు. చురుగ్గా చూసింది సుజా. సారీ అన్నాడు. రాజా చిలిపిగా భార్య భుజంమీద చేయి వేశాడు. అందరూ ఘొల్లున నవ్వారు. గ్లాడ్ టు మీట్ యూ బోత్ అన్నాడు కిషోర్ ఆ యిద్దరితో. అలా మొదలయింది పరిచయం వాళ్ల ముగ్గురికీ. మూన్‌లైట్ డిన్నర్ విశాలమైన డాబామీద ఏర్పాటు చేయబడింది. అక్కడక్కడ అమర్చబడిన పూలకుండీలు సన్ననివాసనలు వెదజల్లుతుంటే క్రిందనుండి మ్యూజిక్ మందంగా వినిపిస్తోంది. వంటలమీద నుండి చవులూరించే వాసన వస్తూంటే బఫే డిన్నరు మొదలైంది. ఎవరికివారే వడ్డించుకుంటూ ఒకరికొకరు అందించుకుంటూంటే నౌకర్లు మంచినీళ్లు అందిస్తున్నారు. విందైన గంట తర్వాత పాన్ వేసుకుని ఒక్కొక్కరే సెలవు తీసుకున్నారు. సుజా-రాజాలు బయలుదేరగానే కిషోర్‌ను ట్రావెలర్సు బంగ్లాలో డ్రాప్ చేసి పొమ్మన్నాడు. సంతోషంగా ఒప్పుకున్నాడురాజా. ఇక్కడేసుజాకి ఇబ్బంది వచ్చి పడింది. డ్రైవింగ్ సీటులో రాజా కూర్చున్నాడు. సుజాత ఎప్పటిలాగానే పక్కనకూర్చున్నది, అప్పుడు కిషోర్‌ని డ్రాప్ చేయమని చందర్ అడిగాడు. తాను వెనుక సీట్లోకి వెళతాననడం సభ్యతకాదు. కలకత్తానుండి వచ్చిన కిషోర్‌కి పరస్త్రీ ప్రక్కన కూర్చోవడం అనే తేడా తెలియదు. కిషోర్‌ను వెనుక సీట్లో కూర్చోమనడం భావ్యంకాదు. రాజాకి అసలు ఎప్పుడూ ఎలాంటి అభ్యంతరమూ వుండదు. చాలా సహజంగా కిషోర్ ముందు సీట్లోనే కూర్చు


న్నాడు. అసలు రాజాకిగాని, కిషోర్‌కి గాని సుజామధ్యన కూర్చోవడం అనేది ఒక విషయంలా తోచలేదు. సుజాత మొగ్గలా ముడుచుకుపోయింది. కిషోర్ రాజాతో మాట్లాడాలంటే సుజాతమీద నుండి వంగాల్సి వచ్చింది. అతని వేడి శ్వాస, వేసుకున్న పాన్ సువాసన ఆమె చెంపలకు తాకుతున్నాయి. ఇద్దరి వెచ్చని సూట్‌లమధ్య సుజాత మేలి చీర నలిగిపోయింది. మనసు, శరీరం నత్తగుల్లలా ముడుచుకు పోయాయి. ఇలాంటి పరిస్థితి ఇక రాకూడదని మన స్సులో అనుకున్నది సుజా. సహజంగా స్నేహశీలి రాజా. కిషోర్‌కి అతి చనువు. ఇద్దరికీ చాలా గాఢమైన పరిచయం ఏర్పడింది. ఒంటరివాడైన కిషోర్ అద్దెకి ఇల్లు చూచుకునివున్నా హోటల్‌లోనే తినేవాడు. అందుచే మిత్రు లందరూ తరచు అతనిని భోజనానికి పిలుస్తూండేవారు. చందర్ ఇంటికీ రాజా యింటికీ తరచు అతను వచ్చేవాడు. మీనా ంతచనువుగా సుజా ఉండకపోవడం కిషోర్ గమనించకపోలేదు. అయితే మీనా ఇంటిలోకంటె ఇక్కడ ప్రశాంతం గాను కాలక్షేపంగాను అప్పించి ఇక్క డకు తరచు వచ్చేవాడు. అదీకాక రాజా కూతురు శైల వీణవాయిస్తుంటే వినడం అతనికి చాలా యిష్టం. అతను రస పిపాసి, శైల తండ్రిలాగ చక్కని మాట కారి. సుజాత యెక్కువ మాట్లాడక పోయినా, రాజా యింట్లో లేకపోయినా కిషోర్ వచ్చి శైలతో కాలక్షేపం చేసే వాడు. బాబుతో కేరమ్స్ ఆడేవాడు. ఇద్ద రినీ తీసుకొని సినిమాకో, షికారుకో వెళ్లే వాడు. అలావారిపరిచయం రోజురోజుకూ యెక్కువయింది. కిషోర్ కోసమని రాజా కాసేపు యింటి పట్టున వుంటున్నాడు. తప్పనిసరిగా సుజాత వాళ్ళతో కూర్చో వలసివస్తూంది. కిషోర్ కళ్ళలోకిసూటిగా చూడ్డంగాని, సూటిగా మాట్లాడ్డంగాని చేయలేకపోతున్నది. అలాగని ఇది వరకటిలాగ తన గదిలో ఒంటరిగా పడివుండలేక పోతోంది.

ఇలా ఏడాది గడిచేసరికి కిషోర్‌మీద ఒక విధమైన అభిమానం కల్గింది సుజాకు. అది గుండెల్లోంచి మాత్రం బయటకు రాకుండా నొక్కి పెట్టింది. ముభావంగా వుండే సుజాతతో ఎక్కువ చనువుగా వుండేవాడు కాదు కిషోర్. అందరూ కలిసి సైట్ సీయింగ్‌కు గాని, షాపింగ్‌కు కాని పోయినప్పుడు రాజాకి యింకెవరయినా తగిలితే వారితో మాటల్లో పడి కిషోర్‌ను, సుజాను దాదాపు మర్చి పోయేవాడు. అదిగో అప్పుడు తప్పని సరిగా మాట్లాడవలసి వచ్చేది యిద్దరికీ. గంభీరమైన అతని గొంతు, బ్రిల్‌క్రీమ్ ఎడ్వర్టైజ్‌మెంటులా జుట్టు, ఈవె నింగ్స్ అతను ధరించే సిల్కు లాల్చి, మెడచుట్టూ చేతిపని చేసిన లాల్చీ, నేర్పుగా కట్టిన తెల్లని గ్లాస్కో పంచె,

ఆమెను ఆకట్టుకొనేది. తనకు తెలియని చోటేదో కిషోర్ ఆమెదగ్గర సాధించాడు. అది యిద్దరికీ తెలియదు. ఈ మధ్య కిషోర్ రాకపోతే సుజాకి ఏదో లోటనిపించేది. తాను మాట్లాడకుండాఅతనిమాటలువింటూ కూర్చుండటమంటే ఆమెకి చాలా యిష్టం. నిస్సారమైన తన బ్రతుకు అతనివలన ఉజ్వలమైనదని ఆమె గ్రహించేసరికి పరిస్థితి చాలా దూరం వెళ్ళిపోయింది దాహంతో నడిచే బాటసారికి నీటిగుంటలా కాలక్షేపం కోసం ఎదురుచూసే సుజాకి కిషోర్ వాక్స్రవంతి, దాహశాంతి కూర్చేది. అంతేనా? అంతకంటే మరేమీలేదా? తనలోని తత్తరపాటు సుజా గ్రహించలేకపోతూంది. భగవాన్! ఈ వయస్సులో తన మనస్సు చలించదుగదా? తన ఆరాధ్య దైవానికి ద్రోహం చేయడంకంటె చావడం నయం. తను గర్వంగా నిలబెట్టుకున్న ఈ మనసు. శీలము ఇవాళ మాటవినకుండా చేయి జారిపోవుకదా? వీల్లేదు యిలా ఎన్నటకీ జరుగదు. తను తన బిడ్డల్ని. భర్తని కాక ఎవర్నీ ప్రేమించలేదు. తనకొద్దు. తనను అపురూపంగా చూసుకునే భర్త, తనకు తలనొప్పి వస్తే స్పెషల్ డాక్టర్ని పిలుచుకుని వచ్చే భర్త, అడగకపోయినా అన్నీ అందించే తన భర్త తప్ప ప్రపంచంలో యింకెవరూ తనకొద్దు. ఆఖరికి బిడ్డలుకూడా భర్త తరువాతనే.

ఆ రోజునుండి సుజాత సాధ్యమైనంతవరకు కిషోర్‌తో కలవడం మానేసింది. పాపం కిషోర్ నిజంగా అమాయకుడు. ఆమె విషయంలో నిర్వికారంగా, నిష్కల్మషంగా ఉన్నాడు. అలాగని అతడు ఘోటకబ్రహ్మచారి కాదు. యవ్వనంలో ప్రేమించిన ప్రియురాలు చేసిన మోసం అతని మీద బలమైన దెబ్బ తీసింది. ఆడవాళ్ళంటే నమ్మకము పోయింది. అందుకే అందుబాటులోవున్న విలాసవతుల్ని, సొసైటీ పేరుతో పతనమైన స్త్రీలను చేరదీసి, తన సరదాల్ని సార్థకం చేసుకుంటాడు. ఇల్లాళ్లను చూస్తే ఎక్కడలేని గౌరవము అందుకే సుజాత అంటే అతనికి చాలామంచి అభిప్రాయము, మర్యాద కూడా. ఈ సంగతులన్నీ గ్రహించడానికి ఆడదానికి అపూర్వమైన వరమేదో వున్నది. అడక్కుండానే మగవాడి మనసు గ్రహించే శక్తి పుంజమే ఆడది!

ఎప్పుడైతే తన మనసు కిషోర్ చుట్టూ పరిభ్రమించుతోందని తెలుసుకుందో ఆ రోజు నుండే సాధ్యమైనంత వరకు కిషోర్‌ని తప్పించుకు తిరగసాగింది. క్షణికోద్రేకాలకి లొంగిపోయేంత అబలకాదు తాను. "సొసైటీ" పేరుతో వెర్రివేషాలువేసే స్త్రీలంటేనే తనకి గిట్టదు కదా ఇక తానే అలా




కావడంవల్ల సమానస్థితి, అందము, పరిసరాలు, చనవు వున్నంత మాత్రాన స్త్రీ పురుషులు ఒండొరులయందు ఆకర్షితులైతేఇక లోకం ఆగేదెక్కడ? వీల్లేదు సొసైటీలో తిరుగుతూకూడా తామరాకు మీది నీటి బిందువువలె తానే దురలవాటుకీ, అపనిందలకీ, ఆకర్షణలకీ ఇంతవరకు గురికాలేదు. ఇక కాబోదు. తోటివారిలో తనకున్న మర్యాద కొంచమైనా పొల్లుపోవడానికి వీలులేదు. తనలో కలిగిన ఈ వికారం - దాన్ని అణచివేయాలి. తన పచ్చని సంసారం నిత్యనూతనంగా వెలుగొందాలి కిషోర్ జ్ఞాపకానికి వచ్చినప్పుడల్లా ఇలా తనని మభ్య పెట్టుకుంటూనేవుంది సుజాత. కాని, కాని మనసు జయించడం మహాత్ములవలననేకాలేదు. సామాన్య స్త్రీవలన ఏమౌతుంది?

అలా నిగ్రహించుకున్న కొలదీ ఆమె మనసు ఎదురు తిరగ సాగింది. మనవుప్పు, పులుసు తింటూ మనని ఎదిరించినిలచే అంతశ్శత్రువు మనమనసే-ప్రపంచంలో దేన్నైనా సాధించగలమానవుడు తన మనసుకు మాత్రం దాసోహమనవలసిందే! అతన్ని చూడకుండా వుండాలని, అతను వచ్చే సమయానికెవరింటికైనా, షాపింగ్ కైనా వెళ్ళిపోతుంది సుజా. ఆమె పొరపాటల్లా ఆమె ఇల్లు వదిలి వెళ్ళిపోవడమే. ఆమె ఎక్కడికి వెళ్ళినా ఆమె మనసు వేయి గొంతుకలతో కిషోర్-కిషోర్ అని అరవసాగింది. సుజాత ఇంటికివచ్చి కుప్పలా కూలిపోయేది. శరీర వ్యాధికి మందుందే కాని మనోవ్యాధికి మందులేదు. శరీరం కూడా మనస్సుతో చెలిమి వదలలేక

సుజాతమీద తిరుగబడింది. రెండు రోజులు పడకవేసేసరికి రాజా కంగారు పడిపోయాడు. కేసులన్నీ అశ్రద్ధచేస్తూ సుజాతని కనిపెట్టి కూర్చునేవాడు. ఇప్పుడు సుజాత ఏకాంతం కోరు కొంటున్నది. రాజాతో ఎన్నిగంటలైనా గడపాలనే కోరిక అవసరం లేనప్పుడు యిలా ప్రత్యక్షమయినది కావాలన్నప్పుడు దొరకని దానికి నిరాశతో వదిలివేసిన తరువాత ఎప్పుడో ఎదురైతే, చేతిలో పడితే సంతోషానికి బదులు చికాకువేస్తుంది. రాజా కాదుకదా ఎవరువచ్చినా చిరాకుగానే వుంది. కిషోర్ గొంతు వినిపించగానే శాంతిగా వుంది. కానీ అతనిని కలవకుండావుండాలని బెడ్ రూమ్ లోంచి బయటకు రావడం మానేసింది. వారం రోజులలో సుజాత వడిలిపోయింది. ఓ నెల్లాళ్ళు మీ అన్నదగ్గర విశ్రాంతి తీసుకుని రమ్మని నచ్చచెప్పాడు రాజా.సుజాతకి కూడా ఈ వాతావరణంలోంచి పారిపోవాలనిపించింది. రాయగానే అన్న వచ్చి సుజాతని తీసికెళ్ళాడు బెంగుళూరుకు. అంతచల్లని బెంగుళూరు శరీరానికి చల్లగానే ఉందికాని మనసుకు అగ్నిలా వుంది. తిండి సహించలేదు. పరధ్యాస యెక్కువయింది. డాక్టర్లకు అంతుపట్టనిరోగం.మందులేమి పనిచేస్తాయి? రెండు నెలలు గడిచాయి. ఈ లోగా రాజా, పిల్లలూ వచ్చి చూచి వెళ్ళారు. కిషోర్ గురించి రాజా చెప్పినప్పుడు వళ్ళంతా చెవులు చేసుకు విన్నది. కిషోర్ సుజాతకు వళ్ళు బాగా లేదని బాధపడ్డాడు. తన అనారోగ్యానికి కారకుడు అతడే అని తెలియదామెకు. రెండు నెలలయే సరికి సుజా పూర్తిగా నీరసించింది. బ్రతకనేమో అనిపించింది కిషోర్ని ఒక్కసారి చూసి, చనిపోవాలనిపించింది ఈ రెండు నెలలూ తన బాధ గాథ నోట్ బుక్ లో రాసింది. అది చాలా రహస్యంగా దాచింది ప్రియా! ప్రియా! ప్రియా! ఆమె మనస్సులో వెర్రికేకలు ఆమెకు మాత్రమే విన్పించుతున్నాయి. ఒంటిగా ఉయ్యాల లూగలేనోయ్. జంటబాసిన మనసు నిలుపలేనోయ్, చిన్నప్పటి ఈ పాట గుండె గొంతుక లోన కొట్లాడుతూంది. పక్కవాళ్లు వినిపోతారని నోరు విప్పడానికే భయపడుతూంది. చివరికి యింటికి వచ్చేస్తానని, తీసుకుపొమ్మని రాజాకు రాసింది. బెంగుళూరునుండి ట్రైన్ లో హైదరాబాద్ రావాలంటే మూడు పూటలు పడుతుంది. I st Class కూడా బుక్ చేయించాడు. రాజా వచ్చి ట్రైన్ లో తీసుకుపోతానని రాశాడు. తీరా అన్ని ఏర్పాట్లూ అయ్యేసరికి, ఎప్పటినుండో రాజా వాదిస్తున్న చాలా ముఖ్యమయిన కేసు జడ్జిమెంటు కొచ్చింది. క్లైంట్సు కాళ్ళా వేళ్ళాపడి రాజాని ఆపు చేయించారు రెండేళ్ళ

ఈ కేసు ఈ వారంలో ముగుస్తుంది. అసందర్భంగా చూడవల సి న ఆ ర్గ్యు మెంట్సు చాలా వున్నాయి. డ్యూటీ విష యంలో రాజా చాలాకష్టపడి పనిచేస్తాడు. అం దు కే సిటీలో అతను లీడింగ్ లాయరు. అంత పేరున్నా అతని కేమీ తోచలేదు. కిషోర్‌ని అడిగాడు. సుజాని వెళ్ళి తీసుకురమ్మని. సుజా విషయంలో ఏమాత్రమూ తెలియని కిషోర్ సరేనని అడ్రసు తీసుకుని బెంగుళూరు వెళ్ళాడు. సంగతి విన్న సూజాకు నో టి మా ట రాలేదు. ఎవర్ని త ప్పిం చు కొ ని తి రు గు దా మ ను కు న్న దో అతని తోటి ఏకాంతంగా రెం డు రో జు లు ప్రయాణం చేయాలి. హఠాత్తుగా సుజాకి ఆనందం వేసింది. తన కోరిక దేము డిలా తీర్చాడా ? తను కావాలని చేయ లేదు. అవకాశాలు నీటిలో తేలుతూ, పోయే తెప్పలాంటివి. అవసరాన్నిబట్టి తె లి వి గా ఉపయోగించుకోవడంలో నేర్పు వుండాలి. మనసులో కోర్కె అనేది వుంటే తీర్చుకోవడానికి సులువు మార్గాలు అనేకం దొ రు కు తా యి. అంత నీరసంలోనూ సుజాత ముఖం కళ కళ లాడింది. ని ర ర్థ్యం త రం గా అతనితో బయలుదేరింది. ఈ వింత మార్పు ఏమిటో కిషోర్‌కి అంతుబట్ట లేదు చిక్కిపోయిన సుజాతను చూడ గానే మనసు చలించి పోయింది చాలా జాగ్రత్తగా రైలెక్కించారు సుజాత అన్న, వదిన, కిషోర్‌తో కలిసిన ఆమె నీరసమంతా ఎటుపోయిందో తెలియదు. ఆరిపోయేముందు దీపంలా పెద్ద వెలుగు లాంటి ఉత్సాహం వచ్చింది. రైలు కదలగానే ఒక వూపుకు కిషోర్ గుండెల మీద పడి వెక్కి వెక్కి ఏడ్వసాగింది. కిషోర్ బిత్తరపోయాడు. ఓ గంటకి స్థిమిత పడింది. ఇప్పటికి కొంత అర్థ మ యిం ది కిషోర్‌కి. తన పరిస్థితి, మనస్సు, తిరుగుబాటు, అన్నీ అతనికి వరుసగా చెప్పింది రాజాకి ద్రోహం చేసి బ్రతకలే నన్నది కాని ఒక్కసారి ఒకే ఒక్కసారి...ఆమె వాక్యం పూర్తి చేయలేక పోయింది. ఏమి చెయ్యాలో కిషోర్‌కు తోచలేదు. కొన వూ పి రి తో వున్న సుజాను చూస్తే ప్ర పం చ మంతా ఏ మ ను కు న్నా స రే ఆమె కోర్కె తీర్చా లనిపించింది. మనసులోనే రాజాకి క్షమాపణ చెప్పుకుని సుజాని దగ్గరకు తీసుకున్నాడు. ఏది ఏమైనా ఆ రాత్రి ఆ ట్రైనులో అసహజమైన ఆమె ప్రణయం పరిణతి చెందింది.

రాజాతో ఇంటికి వెళ్ళింది సుజా. ఒకానొకప్పుడు నుదుట కళ్యాణరేఖతో బుగ్గన చుక్కతో పాదాల పసుపు పారాణీతో అతని చేయిపట్టుకుని అతని అడుగులో అడుగు వేసుకుంటూ అమా యకంగా, ప్రేమగా, బాధ్యతగా ఆ యింటిలో అడుగుపెట్టింది. అతని యిల్లా లైంది. ఈనాడు పతితయై, సిగ్గులేనిదై,


నమ్మకద్రోహియై ఆతనివెంట లోపలికి వెళ్ళుతుంటే_ వాకిలి నవ్వింది, యిల్లు నవ్వింది, ప్రకృతి నవ్వింది, నిలువు టద్దం నవ్వింది. సిగ్గులేని బ్రిటానియా కేలండర్ నవ్వింది. అంతెందుకు? ఆమె తేరిచూస్తే వణికిపోయే ప్రతిదీ నవ్వుతోంటే ఆమె హృదయం బ్రద్దలైంది. రక్తం నీరైంది, కళ్ళు నీటి పొరలు కమ్మినై. తూలి పడబోయిన ఆమెని రెండు బలమైన హస్తాలు ఆదుకున్నై. ఆ రక్షణవాలు ఆహా! ఈ కోటగోడ దాటి తానా కందకంలో ఎలా పడింది? ఇంకా నయం, కందకం కూడాదాటి బయట పడ లేదు ఓసీ మనసా! ఎంతపని చేశావు. తమాషా చూపిస్తాను తొంగిచూడమని తోసి వేశావా! నన్ను నమ్మించి మోసం చేశావు. తెల్లని నా గుండెమీద రంగులు జల్లావు. నీకే రూపంవుంటే – నా చేతికి చిక్కితే నిన్ను – నిన్ను చిత్రవధచేసే దాన్నికాదా? అసలు మనసు అనేది ఒకటుండేదని లోకానికి తెలియకుండా చేసేదాన్ని కాదా?

రాజా స్టేషనుకు వచ్చాడు తప్పు చేయాలంటే భయమేస్తుంది. కానీ చేశాకా మొండి ధైర్యం వస్తుంది. అసలు అది తప్పుకాదని సహజమేనని తనని తాను నమ్మిస్తూ, యితరులను కూడానమ్మించాలని చూస్తాడుమానవుడు. ఆ తప్పు తాను చేయాలని చేయలేదనీ, వీళ్ళందరూ బలవంతాన తనచేత తప్పు చేయించారనీ అన్పిస్తుంది. అసలు తాను చేసింది తప్పేకాదు. యిలాంటి మొండి ధైర్యంతో సుజా యింటికి వెళ్ళింది. కిషోర్ మాత్రం మిత్రుడి ముఖం చూడ లేకపోయాడు. అలవాటుగా యింటికి వస్తున్నాడే కాని మనస్సుని సరిపెట్టుకో లేకపోతున్నాడు. బిక్కచిక్కిన సుజాత యింత ఉత్సాహంగా ఉండటం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. అలా రెండు మూడు రోజులు గడిచినై. పైకి నవ్వుతూవున్న సుజా గుండెల్లో రంపపు కోత. అనురాగపూరితుడైన భర్త, ప్రేమ పూరితుడైన కిషోర్ ఎవరు కావాలి తనకు? ఏంచెయ్యాలి తను? భారత దేశంలో ఒకరికి భార్యగా వుండి, మరొకరికి ప్రియురాలిగా ఉండటం జరుగదు. హాస్యాస్పదమవుతుంది. అసలు మనసొప్పదు! అలాగని మనసులనుజయించనూ లేరు. ఈ ద్వంద్వ భావాలు ఆమె భరించలేకపోతోంది. ఆ రోజు మొదటిసారిగా మీనా యింట్లో కిషోర్‌ను కలిసిన రోజు యిద్దరి మధ్య నా కారులో కూర్చున్న రోజు శాపంగా మారి యిలా తనని దహించివేస్తుందని తెలిస్తే తానీ ఊబిలో దిగకపోయేదే! భరించరాని ఈవేదన ఎలాపోతుంది? రాజా చాలా రాత్రయినా రాలేదు, కిషోర్ మామూలుగా ఎనిమిదింటికే వచ్చాడు. ఈ అవకాశాన్ని వదులుకో

లేదు సుజాత. తానై అతన్ని గదిలోనికి పిల్చి, ముద్దు పెట్టుకున్నది. ఒకవేళ తను చనిపోతే— చనిపోతే తన డ్రాయరు సొరుగులో కవరు కిషోర్ తీసుకోవాలన్నది. దాని అర్థం కిషోర్‌కి ఏమీ పాలుపోలేదు. రాజాకి చెప్తామంటే యిద్దరి భవిష్యత్ ఏమయిపోతుందో? బిడ్డల గతి ఏమిటో? ఏమీ తోచక రాజా రాకమునుపే తన యింటికి వెళ్ళిపోయాడు. రాత్రి 12 గం॥ కు రాజా దగ్గరనుంచి ఫోన్ వచ్చింది. సుజా క్షేమయుంటో తెలియటం లేదని, ఒళ్లు చల్లబడిపోయిందని, వెంటనే రమ్మని. వెంటనే కిషోర్ బయలుదేరాడు. కిషోర్‌ను సుజా దగ్గరుండమని తాను డాక్టరు దగ్గరకు బయలుదేరాడు. కానీ కిషోర్‌కు అర్థమయింది. ఆమె లేవదని, దీర్ఘ నిద్రలో వున్నదని. రాజానాపి పిల్లల్ని ద్దర్నీ లేపుక రమ్మన్నాడు. ఇంతలో తాను ఆమె డ్రాయరులాగి చూశాడు.

తాను అనుకున్నట్టే ఒక కవరు, స్లీపింగ్ పిల్సు సీసా వున్నాయి. ఇదన్న మాట, నిన్నటి ఆమె మాటల కర్థం! రాజా రాకముందే ఆ సీసా, కవరూ పేంటు జేబులో తోశాడు. నిర్మలంగా వున్న రాజాని ఆమె ఆత్మహత్య చేసుకుందని చెప్పి బాధపెట్టడం ఎందుకు? తను ఎలా భరించాలని? తాను కావాలని ఏ తప్పూ చేయలేదు. విధి వంచితుడు తాను. పది రోజుల్లో అన్నీ ముగిశాయి. రాజా దాదాపు పిచ్చివాడైనాడు. పిల్లలు బిత్తరపోయారు. ఇల్లు చిన్నబోయింది. ఇన్ని బాధలు, కష్టాలు కిషోర్ మీద దెబ్బతీశాయి. ఆ కవరులో సుజా ఫొటో, యిద్దరి బిడ్డల్నీ చెరో ప్రక్కా పెట్టి తీయించుకుని వున్నది. ఒక నోట్‌బుక్ వున్నది. అది రాజా తీసిందే. కిషోర్ ఒక నెలలో అక్కడ నుండి బెజవాడ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు. అప్పుడప్పుడు రాజాని, పిల్లల్నీ చూసి వస్తూ వుంటాడు. సుజా చనిపోయి అయిదేళ్ళయింది. ఇంతవరకూ తాను మరో స్త్రీని ముట్టుకోలేదు – ఇదీకథ—

అతను ఈలోకంలోకి వచ్చే సరికి బేబీ అతన్ని కౌగలించుకొని కూర్చుని ఉంది. కళ్ళు ఏడ్చి, ఏడ్చి ఉబ్బిపోయినాయి. మావయ్యా అని బావురుమన్నది. ఐతే నువ్వింక పెళ్ళి చేసుకోవా మావయ్యా? అన్నది జాలిగా. విరాగిలా నవ్వాడు కిషోర్‌బాబు. ఏమనుకున్నదో బేబీ. చప్పున లేచి కూర్చున్నది. “మామయ్యా నిన్ను నేను పెళ్ళి చేసుకుంటా” నన్నది. పిడుగుపడ్డవాడిలా చూశాడు కిషోర్. ‘ఈ పిల్లకి పిచ్చెక్కిందా? తనకి 40 ఏళ్లు, బేబీకి 15 ఏళ్ళు. యిదెక్కడగోల మళ్ళీ! పైకి చూశాడు చాలా రాత్రయింది. ఒంట్లో బాగోక బేబీ తల్లి పెందలాడే నిద్రపోయింది. బేబీ యింటికిరాలేదని ఆమెకు తెలియదు. బేబీ వాళ్ళ మామయ్య




దగ్గరుంటే ఏమీ అనుకోడు బేబీ తండ్రి. బేబీని యింటికి వెళ్ళిపొమ్మన్నాడు కిషోర్. ఆమె వినలేదు. తెల్లవార్లూ ఆమెతో వాదన. చివరికి ప్రొద్దున్నే బేబీ తండ్రిని తానే పిలిచాడు. జరిగిన కథంతా చెప్పకుండా బేబీ తనను పెళ్లాడుతుందట అని, చిన్నపిల్ల తెలియక అంటూందేమో జాగ్రత్త చేసుకోమని చెప్పి బలవంతాన తండ్రితో పంపేశాడు. బేబీ తండ్రికి ఆశ్చర్యం. తల్లికి కోపం. కానీ యిద్దరికీ కిషోర్‌బాబు నిజాయితీ తెలుసు. తన బిడ్డ పెంకితనమే నచ్చచెబితే వింటుదనుకొన్నారు. బంగ్లా లోనికి వెళ్ళనీయకుండా చేశారు బేబీకి బాగా జ్వరం వచ్చింది. మగతలో వున్నప్పుడు కిషోర్ వచ్చి చూచి, కంట్లో నీళ్ళు పెట్టుకున్నాడు. అన్నెం పున్నెం ఎరుగని ఈ బిడ్డని, తనకే సంసారముంటే తన కూతురంత వుండే ఈ బిడ్డని కాపాడమని మొదటిసారిగా దేవుణ్ణి కోరాడు. బేబీకి చాలా సీరియస్ అయింది. మందులు లాభం లేదన్నాడు డాక్టరు.

పిల్ల బెంగ తీర్చమన్నాడు. మెలుకువ వస్తే చాలు 'మావయ్యా నన్ను పెళ్ళిచేసుకోవూ' అంటుంది. చివరికి తల్లిదండ్రులు ఆలోచించి కిషోరుచే సరే అనిపించారు. బేబీ మంచంమీద కిషోర్ కూర్చుని తల నిమురుతుంటే కళ్లు తెరిచి చూసింది—ఆ కళ్లలో ఆ చూపు ఎక్కడో తానెరు

గునా? ఎక్కడ? ఎక్కడ? ఎక్కడ ? ఆ అదే ఆర్లైలు పెట్టెలో సుజా చూపు - సుజా కళ్ల భయంతో కిషోర్‌కి చెమటలు పట్టాయి. వెంటనే బేబీని చేతులమీదకు తీసుకుని, తన యింటిలోకి తీసుకు వెళ్ళాడు. బేబీ తల్లిదండ్రులు నిట్టూర్చి గుండె రాయి చేసుకున్నారు. బేబీ అయి దేళ్లుగా ఆ యింట్లో నిద్రిస్తూనే ఉంది. కానీ ఈ నాటి నిద్ర ఆయింటి ఇల్లాలుగా, యజమానురాలిగా నిద్రపోతోంది. నిశ్చేష్టుడై చూస్తున్నాడు కిషోర్ ఆమె వంక. డ్రాయరులో సుజా ఫొటో తీసి ముద్దుపెట్టుకున్నాడు. తర్వాత చేతులుజోడించి నమస్కరించాడు. సుజా తన ప్రేమను ఇలా తీర్చుకున్నదా? అద్భుతమైన రహస్యం యిదా? ఈచిన్న బేబీ సుజాతఛాయమాత్రమేనా? యిదెలా సాధ్యం? కళ్ళ ముందున్న ఈ నిజాన్ని కాదనగల వారెవరు? కథలా వున్న ఈ నిజానికి కథా నాయకుడు తానేనా. 40 ఏళ్ళ తానిప్పుడు సంసారి. ఈ చిన్న పాప తన భార్య. లోకానికి బేబి తనకు సుజా. ఆమె మనసు ఆగిపోయింది. వయసు సాగిపోయింది. వారం రోజుల్లో బేబీ కోలుకున్నది. పిచ్చిదానిలా అతడి కళ్ళలోనికి చూస్తోంది. చప్పున కౌగలించుకుంటుంది. ఆ కౌగిలి చిన్నపిల్ల కౌగిలిలా లేదు. ఎ తోకాలం నుండీ అలవాటున్న కౌగిలిలా, అతని శరీరానికి అతుక్కు పోయింది. ఒక నెలలో ఆమె కిషోర్ మావయ్యని జయించింది. యిప్పుడూ మావయ్యా అనే పిలుస్తుంది. ఆ పిలుపు సుజాతది! ఆ గొంతు సుజాతది! ఆ కౌగిలి సుజాతది! ఆ పరమ రహస్యం కిషోర్‌కి మాత్రమే తెలుసు. బేబీ తల్లిదండ్రులు ఆ ఊరు వదిలి వెళ్ళిపోయారు. బేబీ యిప్పుడు పైట తీసిపారెయ్యడంలేదు. గంతులు వెయ్యడం లేదు. వంటాయన వండిన దానిని తానే వడ్డించి, కిషోర్‌ని పెంచుతున్నది వయసు తేడా వాళ్ళ మధ్య మాయమయిపోయింది. ఇప్పుడు మనసు సాగిపోతున్నది. వయసు ఆగిపోయింది. చూచే లోకులు మాత్రం ముక్కుమీద వేలువేసుకున్నారు. సుజా ఎందుకు చచ్చిపోయిందో రాజాకి గాని, లోకానికి గాని ఎప్పటికీ తెలియదు. మళ్ళీ బ్రతికిందని తెలియదు. అన్నీ తెలిసింది ఒక్క కిషోర్ బాబుకి మాత్రమే!

---

## అనంతకాల వాణి అమర సందేశం

ప్రస్తుతాన్ని చూసి భీతి చెందకు— అన్నదే అనంతకాల వాణి మానవులకు వినిపించే అమర సందేశం. —టాగూరు

---